# శ్రీ రమణ జ్యోతి

సంపుటి-45 సంచిక - 7 హైదరాబాదు జూలై, 2025 పేజీలు - 52 రూ. 10/- సంవత్సర చందా : రూ. 100/-

# SRI RAMANA JYOTHI

Vol - 45 Issue - 7 Hyderabad July, 2025 Pages - 52 Rs. 10/- Annual Subscription Rs. 100/-



**BHAGAVAN SRI RAMANA MAHARSHI**



***ARUNACHALA HILL*** (అరుణాచల గిరి)

స్మరణమా త్రముననె పరముక్తి ఫలద । కరుణామృ తజలధి యరుణాచ లమిది ॥

శ్రీ రమణ జ్యోతి | Sri Ramana Jyothi
జూలై 2025 | July 2025

ఈ సంచికలో ... | IN THIS ISSUE ...


| | | | |
|---|---|---|---|
| 1. | డా॥ కే.యస్. గారి 131వ ప్రవచనం | రామదాస్ మూర్తి | 3 |
| 2 | ఆర్థర్ ఆస్బోర్న్ | సరోజా ప్రసాద్ | 10 |
| 3. | టి.ఆర్.ఏ. నారాయణ | రవికృష్ణ శర్మ | 17 |
| 4. | భగవాన్ భక్తులు - గోవులు | రమేష్ బాబు | 26 |
| 5. | అనుస్మరణీయులు శ్రీ పిమ్మరాజు రామ సుబ్బారావు | | 28 |
| 6. | Kavyakantha and Bhagavan | Dr K Subrahmanian | 30 |
| 7. | Ashtavakra Gita 38 | V Krithivasan | 39 |
| 8. | Deliverance of a Thorn Bush | | 43 |
| 9. | Sri Lakshmana Swamy | Madhusudhanan S | 46 |


## Events in Sri Ramana Kendram in July 2025

1. Satsang - Every Sunday - 9.00 - 10.45 a.m.
2. 10th - Guru Purnima - 6.30 - 7.30 p.m.
3. 24th - Punarvasu Satsang - 6.30 - 7.30 p.m.
4. 3rd Sunday - Meditation - 9.00 - 10.45 a.m.

(పాఠకులు దయచేసి తమ ఫోన్ నంబరు,e- మెయిల్ అడ్రెస్, శ్రీ రమణకేంద్రం ఆఫీసుకు వెంటనే ఫోన్ చేసి తెలియజేయగలరు)

(Readers are requested to kindly intimate the Sri Ramana Kendram Office, their Phone Number and e-mail address)

© Copyrights of all the material used from Sri Ramanasramam publications in Sri Ramana Jyothi either in excerpted form, translated form or serialised form totally belong to Sri Ramanasramam, Tiruvannamalai.

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు: కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

# అన్నింటిలో మితంగా ఉండాలి

డా॥ కే.యస్. గారి 131వ ప్రవచనం

అనువాదం: రామదాస్ మూర్తి

కొందరు భగవంతుడిని కొన్ని వింత కోరికలు కోరుతూ ఉంటారు. భగవంతుడా, ఈ ప్రపంచాన్ని ఇంకా ఉద్ధరించడానికి నాకు తగిన శక్తిని ఇవ్వు అని. మరికొందరు నాకే గనుక మరింత శక్తి ఉంటే ఈ ప్రపంచాన్ని పూర్తిగా మార్చేస్తామంటారు. ఉద్దేశం మంచిదే. కానీ మనం ఏమి అంటున్నామో అన్న దానిపై ధ్యాస లేనందువల్ల మనకు అర్థం కాదు. ప్రపంచాన్ని రక్షించడం కోసం నాకు మరింత శక్తిని ఇవ్వమంటే, భగవంతుడా ఈ విశ్వాన్ని ఎలా నడిపించాలో నాకు తెలియదు. నాకు శక్తిని ఇవ్వు అన్నట్టుగా ఉంటుంది. అంటే, దాని అర్థం, ప్రపంచాన్ని బాగుచేయడానికి భగవంతుడు అసమర్థుడు అనా? తమ మాటల యథార్థమైన అర్థం ఏమిటి అన్న దాని పైన అవగాహన లేని వారే అలాగ అంటుంటారు.

కొందరు అధ్వాన్నంగా ఉన్న ఈ ప్రపంచాన్ని బాగు చేయాలి అని అంటూ ఉంటారని చెప్తూ భగవాన్ అప్పుడప్పుడు ఇలా అనేవారు: “ఈ ప్రపంచంలో ఏ లోపమూ లేదు, చక్కగా ఉన్నది. మనలో సరియైన దృష్టి లేనందువల్లనే అలాగ అనిపిస్తుంది. మన దగ్గరి బంధువులు, స్నేహితులను గురించి ఆలోచించి, అదే పోకడలు ప్రపంచంలో ఉన్నాయని భావిస్తాము. తనకు శక్తినిస్తే

అంతా బాగు చేస్తాననడం, నడవలేని వ్యక్తి తనకు గనుక శారీరిక లోపం లేకుంటే ప్రపంచమంతా తిరిగి మార్చేవాడిని అన్నట్లు ఉంటుంది.

అసలు ఎవరికైనా ఈ ప్రపంచాన్ని మార్చే శక్తి ఉన్నదా? మనకు చేతనైన మార్గంలో అలా చేయడానికి ప్రయత్నిస్తాం, అంతే. అది మూర్ఖత్వం. నిన్ను నీవు మార్చుకుంటే, చుట్టూ ఉన్న జనంలో కూడా మార్పు వస్తుంది. అసలు నీవు సవ్యంగా లేనప్పుడు ఇతరులను నీవు ఏమి బాగు చేయగలవు?

**అందరిలోనూ అసంపూర్ణతలే!**

వ్యక్తుల్లో పలు అంశాలలో ఎన్నో అసంపూర్ణతలు ఉంటాయి. ఈ విషయాన్ని పరిశీలిస్తే మనలోనే మార్పులు అవసరమని తెలుస్తుంది. ప్రతి వ్యక్తి, సవ్యంగా ఉంటే సమాజం సవ్యంగా ఉంటుంది. కానీ నిత్యజీవితంలో వేరువేరు పనులలో నిమగ్నులై ఉన్న కారణంగా ఈ సృష్టిలోనే విభిన్న వర్ణాలను పరిశీలించే తీరుబడి లేకుండా జీవిస్తూ ఉన్నాం. మానవులతో పాటు జంతువులు, పక్షులు, మొక్కలు, భూమి, అగ్ని మొదలైన వాటిని ఎన్నింటినో సమతుల్యంగా ఉంచడంలో భగవంతుడు నిరంతరం నిమగ్నుడై ఉంటాడు.

మనిషి మాత్రం ఇష్టం వచ్చిన విధంగా జీవిస్తూ మనకు ప్రసాదింపబడిన అద్భుతమైన దానిని, అంటే మన శరీరాన్ని అవగాహన చేసుకోవడంలో అత్యంత నిర్లక్ష్యాన్ని చూపుతాడు. రోజూ

చూస్తూనే ఉండడం వల్ల దేహం ఎంత అసాధారణమైనదో పట్టించుకోడు. ఏ కొద్ది మందో దేహం పట్ల చూపించాల్సిన శ్రద్ధ చూపించరు. జిహ్వా చాపల్యం కొద్దీ, విచక్షణ లేకుండా కనిపించినవి తినడం జరుగుతుంది. ఆరోగ్యానికి మంచిదా కాదా అన్న ఆలోచన లేకుండా తింటున్నప్పటికీ శరీరం వాటిని జీర్ణించుకునే ప్రయాస చేస్తూనే ఉంటుంది. అమితంగా తినడమో లేదా అవసరానికి మించి తినడమో జరుగుతూ ఉంటుంది. అయినప్పటికీ ఈ శరీరం అన్నిటినీ ఓర్చుకుంటుంది. ఇది ఎంతో అద్భుతమైన ప్రక్రియ. ఆకలితో సంబంధం లేకుండా ఆహారాన్ని గ్రహించడం జరుగుతూ ఉంటుంది.

జబ్బున పడినప్పుడు వైద్యుని కలిసి పరిస్థితిని బాగుచేసే ప్రయత్నం చేస్తాం. ఆ సందర్భాలలో అనారోగ్యం కలిగించినందుకు భగవంతుడిని నిందించడం జరుగుతుంది. వైద్యుడు సూచించిన మందుల వాడకంతో ఎలాగో నయం చేసుకున్న తర్వాత, మళ్ళీ పాత అలవాట్లకే బానిసలమవుతాము. అంతే కాకుండా ఉపవాసం ఉండడం మంచిది కాదని, సరిగా తినమని ఇతరులకు ఉచిత సలహాలిస్తాం.

ఇక తమ ఆకారాన్ని గురించి అతి శ్రద్ధ చూపించే వ్యక్తులు తీసుకోవలసినంత ఆహారాన్ని తీసుకోరు. వాళ్ళు ఎలాగ జీవించి ఉంటారో అని ఆశ్చర్యం వేస్తుంది. అప్పుడు మళ్ళీ వాళ్లకు శరీర పోషణకు, ఆరోగ్యానికి సంబంధించిన పుస్తకాలను ఉదహరిస్తూ, ఇన్నిసార్లు ఇంత మోతాదుల్లో తినాలని హితబోధ చేస్తాం.

## శాస్త్రీయ సలహాలు

ఇది ఇలాగ ఉంటే, ఆరోగ్య శాస్త్ర ప్రకారం ఇన్నిసార్లు తినాలని ఉంటే, రోజుకు ఒకసారి మాత్రమే తినే వాళ్ళున్నారు. మరొక వైపు కొన్ని పరిశోధనలను ఆధారం చేసుకుని ఎక్కువ తినకుండా ఉపవాసం చేసేవాళ్ళు చురుకుగా ఉండడమే కాకుండా ఎక్కువ కాలం జీవిస్తారని కొందరు భావిస్తారు. ఇది ఎలాగ? ఒకదానికొకటి విరుద్ధమైన తీర్మానాలు ఎదురవుతున్నాయి. వాళ్ళ సూత్రం ప్రకారం శరీర వ్యవస్థకు విశ్రాంతినివ్వడం వల్ల ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం సాధ్యమవుతుందని వాదన. దాన్ని ఆధారం చేసుకుని మరుసటిరోజు నుండి మితంగా భోజనం చేస్తారన్నది మాత్రం నిజం కాదు. మనకు అది వర్తించదన్న భావనతో ఉంటారు.

మన సంస్కృతిలో వయసుమీరిన వారు ఎక్కువ ఆహారం తీసుకోరు. ఏదో ఒక కారణంగా -- ఈ రోజూ కృత్తిక అని, మంగళ వారం అని, ఆదివారం అని ఇలాగ ఉపవాసం ఉండడం జరుగుతుంది. వాళ్ళు మాత్రం హుషారుగా ఉండి, ఆహారం గురించి పట్టించుకోరు. ఇవన్నీ కూడా మన మానసిక తీరును బట్టి ఉంటాయి.

భగవాన్ ఉపవాసం ఉండమని ఎప్పుడూ ప్రోత్సహించేవారు కాదు. మోతాదులో ఆహారాన్ని తీసుకొనడం మంచిదనే వారు. "మిత నిద్ర, మిత ఆహారం, మిత భాషణ" మంచిదనే వారు. అంటే ఏదీ ఎక్కువగా కాకుండా ఉండాలి. సగటు మనిషి తాను ఉపవాసంలో

ఉన్న రోజంతా, ఎప్పుడు మళ్ళీ తింటానన్న ఆలోచనలోనే ఉంటాడు. ఉపవాసం అంటే, భౌతికపరంగా మాత్రమే కాదు. మానసికపరంగా కూడా అలాగే ఉండడం. మోతాదులో తినడం అంటే, పూర్తిగా మానేయడం కాదు... అందుకే భగవాన్ అలా చెప్పేవారు.

**మితి మీరకు**

పరిస్థితిని మొత్తం అవలోకించినప్పుడు ఏదో ఒకటే నిజమని చెప్పలేం. కోట్ల కొద్దీ ప్రజలున్న ఈ ప్రపంచంలో అది సాధ్యపడదు. అన్నిటికంటే ముఖ్యమైనది ఏమిటంటే నీకు ఇష్టమైనది నీవు చేయాలి. కానీ ఏమి చేస్తున్నావన్న దాని అర్థం తెలుసుకోవాలి. మితాహారం, మితంగా నిద్రించడం లాంటి సాధారణ విషయంలోనే హృదయపూర్వకంగా చేయడం కష్టం. ఎన్నో పనులను మనం యాంత్రికంగా చేస్తాం. అలా కాకుండా ఎందువల్ల, ఏమిటి చేస్తున్నా మన్నది గ్రహించడం ముఖ్యం. తెలిసి చేయడం అంటే మన శ్వాస క్రియతో సహా అన్నిటికీ అది వర్తిస్తుంది.

మన గురించి తెలుసుకొనడమే ఆత్మవిచారణ. అప్పుడు యథాలాపంగా, యాంత్రికంగా చేయము. అలాగ యాంత్రికంగా ఆలోచించక మాట్లాడినప్పుడు తర్వాత పశ్చాత్తాప పడవలసి వస్తుంది. మనం చేస్తున్న ప్రతి ఒక్కటి తెలుసుకొని చేస్తే, తప్పు జరగదు. ఇది చాలా విషయాలలో ఉపయోగపడుతుంది.

ముఖ్యంగా మనం ఏదో కావాలని కోరుకునే విషయంలో మార్గదర్శకంగా పని చేస్తుంది. కోరుకునే ముందు అసలు అది అవసరమా కాదా అన్న విషయం విచారిస్తే, ఆ కోరిక సబబా కాదా అన్నది మనకే తెలుస్తుంది. మరోమాటలో చెప్పాలంటే, ఉన్న దానితో తృప్తి చెందడం వల్ల అసలైన ఆనందం కలుగుతుంది. అవసరమైనదే కోరుకుంటాం, లేదంటే కోరుకోము.

కనిపించిన ప్రతి క్రొత్త వస్తువునూ కొనాలనుకోవడంలో అర్థం లేదు. ప్రక్కవాళ్ళకు ఉన్నది మనమూ కొనాలనుకోవడానికి ముందు అసలు దాని అవసరం ఉన్నదా అని ఆలోచించి చూడాలి. క్రొత్తవి వస్తున్నాయని వస్తువులను చేరుస్తూపోవడం సుఖాన్ని ఇవ్వదు. ఇతరులకు మన దగ్గర ఏదో ఉన్నదని చెప్పుకోవడం అహానికి దారి తీస్తుంది, మరేమీ కాదు. అనవసరమైనది కొంటున్నామన్న భావన వచ్చినప్పుడు మరిన్ని కోరికలు పుట్టుకురావడం జరుగదు. ఉన్నవాటితో తృప్తిపడడం ఉత్తమం. మనకు బాహ్యమైన దేనినుండి కూడా మనకు సుఖం రాదు అన్నారు భగవాన్.

**ఆత్మన్యేవాత్మనా తుష్టః స్థిత ప్రజ్ఞస్తదోచ్యతే - భ.గీ. ॥**

జ్ఞాని తనలోనే అపూర్వ ఆనందాన్ని చూస్తాడు. యక్షుడు ధర్మరాజును అత్యధికమైన ఆనందం ఎందులో లభిస్తుంది అని ప్రశ్నించినప్పుడు జీవితంలో తృప్తితో ఉండడం వల్ల కలుగుతుందని జవాబిచ్చాడు. ఇంతకూ మనకు కావలసినదేమిటి? రెండు పూటలా తిండి, ఉండడానికి ఒక చోటు, కొన్ని బట్టలు. అవి మనకు లేవని

చాలా మంది చెప్పగలరా? అయినప్పటికీ సంతోషంగా లేము.

ధనవంతుడిగా ఉంటే కొందరిపై ఆధిపత్యం, అధికారం ఉంటుంది. డబ్బు కోసం కొందరు మీ దగ్గరకు రావచ్చు. ఇతరులపై ప్రభావాన్ని చూపడానికి ధనబలం అవసరమని అనుకుంటారు. మరికొందరు కూడా ఆ స్థాయిలో ఉన్నారని అనుకుంటే వాళ్ళను మించిపోవాలని పోటీ పడతారు. అలాగ ధనార్జనలో మునిగిపోయి నప్పుడు తమ కుటుంబంతో కలిసి హాయిగా గడపడమన్నది మరిచిపోతారు. అది కూడా కుటుంబంలోని వాళ్ళకోసమేనని అభిప్రాయపడుతుంటారు. ఫలితంగా వాళ్ళే కాకుండా మొత్తం కుటుంబం సుఖంగా గడపలేరు. ఎంతో సంపాదించి నిరుపయోగంగా ఖర్చుపెట్టడం కంటే, ఉన్న కొద్దిదాన్నీ అర్థవంతంగా వాడుకొనడమన్నది తెలివైన పని.

మునులు, గొప్ప జ్ఞానులు ఎప్పుడూ దేన్నీ ఆశించరు. మరింత కావాలని కోరుకోరు. సంతృప్తిగా ఉండడంలోని సంతోషాన్ని వాళ్ళు గ్రహిస్తారు. మనమూ అలాంటి ధోరణిని కలిగి ఉండాలని తలిస్తే భగవంతునికి శరణాగతి చెందాలి లేదా ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

******

# భగవాన్ నా జీవితంలోకి ఎలా వచ్చారు?

## ఆర్థర్ ఆస్బోర్న్

శ్రీ రమణాశ్రమ ప్రచురణ Fragrant Petals లోని వ్యాసానికి స్వేచ్ఛానువాదం

సరోజా ప్రసాద్

1941లో నేను విశ్వవిద్యాలయ అధ్యాపకుడుగా ఉద్యోగం చేస్తున్న సమయంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. సెప్టెంబర్‌లో నా సెలవు కూడా ముగిసింది. దానితో నేను నా భార్యను, ముగ్గురు పిల్లలను తిరువణ్ణామలైలోనే విడిచిపెట్టి సయామ్ కు ఒక్కడినీ తిరిగివెళ్లాను. వెళ్ళే ముందు భగవాన్ దర్శనం చేసుకోకుండానే బయలుదేరాను. నా భార్యా పిల్లలకు ఒక స్నేహితుడు తన ఇంట్లో ఆశ్రయమిచ్చాడు.

డిసెంబర్‌లో జపాన్ సేనలు సయామ్ పై దండెత్తి ఆక్రమించుకున్నారు. నన్ను అరెస్ట్ చేసి, జైలులో పెట్టారు. ఇది జరగడానికి ముందుగా నాకొక జాబు వచ్చింది - నా ఐదేళ్ళ పెద్ద కుమార్తె, రెండేళ్ళ కొడుకు భగవాన్ వద్దకు వెళ్లి ఈ యుద్ధంలో నాకేమీ కాకుండా చూడాలని ప్రార్థించారట. అందుకు భగవాన్ చిరునవ్వుతో సరే నన్నారట.

అప్పటి నుండి 1945లో జపాన్ లొంగిపోయేవరకు మూడున్నర సంవత్సరాల పాటు నేను ఖైదులోనే ఉన్నాను. సాధనకు పుష్కలంగా సమయం దొరికింది. ఆ కష్ట కాలంలో నేను ప్రార్థించకపోయినా భగవానే నాకు ఆసరా అయ్యారు.

ఖైదు నుండి విడుదల కాగానే, పరుగు పరుగున తిరువణ్ణామలై వచ్చాను. నా కుటుంబాన్ని చూడాలన్న ఆత్రుతతో పాటు భగవాన్‌ను దర్శించుకోవాలన్న ఉత్సుకత నన్ను నిలువనివ్వ లేదు. వచ్చినరోజు ఉదయాన్నే ఆశ్రమం హాలుకు చేరుకున్నాను. అప్పటికింకా భగవాన్ కొండపై నుండి తిరిగి రాలేదు. ఈ హాలు ఇంతకంటే పెద్దదిగా, ఆర్భాటంగా ఉంటుందనుకున్నాను. చూస్తే చాలా చిన్నదిగా అనిపించింది. భగవాన్ హాలులోకి అడుగిడుతుంటే నాకేమీ గొప్ప అభిప్రాయం కలుగలేదు. ఫోటోలలో వారిని చూసినప్పుడే నయం. నెరిసిన తలకట్టుతో, ఆకర్షణీయమైన వర్చస్సుతో ఉన్నారాయన. కొంచెం వంగినట్టుగా పట్టి పట్టి నడుస్తూ వచ్చారు. సోఫా మీద కూర్చుంటూనే నా వంక చూసి చిరునవ్వు నవ్వారు. చుట్టూ చూసి నా చిన్న కొడుకు వైపు తిరిగి “ఆడమ్ ప్రార్థన ఫలించి వాళ్ళ నాన్న క్షేమంగా తిరిగి వచ్చాడు” అన్నారు. నా కోసమే వారు ఇంగ్లీష్‌లో మాట్లాడారని సంతోషం కలిగింది, ఎందుకంటే మా అబ్బాయికి తమిళం వచ్చు.

దరిమిలా నా పట్ల వారు ఎంతో కరుణ చూపసాగారు. సుదీర్ఘ కాలం నేను అనుభవించిన ఒత్తిడి, ఆందోళన తగ్గి మనస్సు కుదుట పడింది. అయినా భగవాన్‌తో అనుబంధమేమీ ఏర్పడలేదు. వారు గురువు కాదని, అందువల్ల ఫలానా మార్గంలో సాధన చెయ్యవలసిందిగా చెప్పడం లేదని నాకున్న అభిప్రాయం ఇప్పుడు బలపడింది.

ఎట్టకేలకు 'కార్తీక దీపం' వచ్చింది. ఆ రోజున అరుణాచలం కొండమీద దీపం వెలిగిస్తారు. కాకపోతే దీపావళి పండగేమో... గుర్తులేదు. పండుగకోసం పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. మేము హాలు బయట వరండాలో కూర్చొని ఉన్నాము. భగవాన్ తమ సోఫాలో చేరగిలిపడి కూర్చున్నారు. నేను వారి ఎదుట ముందు వరుసలో ఉన్నాను. తటాలున వారు నిటారుగా కూర్చొని, నా వంక తదేకంగా చూశారు. ఆ చూపు ఎంత తీక్షణంగా ఉన్నదో చెప్పలేను. ఆ చూపులు నాలోనుంచి దూసుకుపోతున్నాయా అనిపించింది. తరువాత అనిర్వచనీయమైన ప్రశాంతత. మనస్సంతా తేలికపడి సంతోషభరితమైంది. అక్కడినుండి భగవాన్ పట్ల నా హృదయంలో ప్రేమ ఇనుమడించింది. వారి దివ్య సౌందర్యం, శక్తి అనుభవంలోకి వచ్చాయి. మరుసటి రోజు ఉదయం హాలులో వారి ఎదుట కూర్చున్న నేను తొలిసారిగా వారు ఉపదేశించిన "నేనెవరు?" అనే ఆత్మ విచారణ చేయనారంభించాను. అలా చేయాలన్న సంకల్పం నాదేనని అనుకున్నాను మొదట. తరువాత అర్థమైంది, కేవలం వారు చూపుతోనే నాకు దీక్షనిచ్చారని, దానితో నా మనస్సు సొంతం మారిపోయిందనీను. నిజానికి, ఇలా దీక్ష అనుగ్రహిస్తారని కర్ణాకర్ణిగా విన్నాను కాని, పెద్దగా పట్టించుకోలేదు. మరికొందరు భక్తులకు కూడా ఇదే విధమైన అనుభవం కలిగిందని, అక్కడి నుండి భగవాన్ మార్గదర్శకత్వంలో వారి సాధన చురుకుగా సాగిందని తరువాత తెలుసుకొన్నాను.

భగవాన్ పట్ల నా ప్రేమ, భక్తి మరింత బలపడ్డాయి. వారే నా గురువు అనే భావం కూడా స్థిరపడింది. దివికి - భువికి మధ్య భగవంతుడికి - నాకు మధ్య, నిరాకార పరబ్రహ్మకు - నా హృదయానికి మధ్య గురువే కదా సోపానం! భగవాన్ సన్నిధిలో, వారి అనుగ్రహం నాకు మరింతగా అనుభవానికి వచ్చింది. వారు నా పట్ల చూపే అభిమానంలో కూడా ఎటువంటి అరమరికలు లేవు. నేను హాలులోకి అడుగు పెడుతుండగానే వారు చిరునవ్వుతో, నన్ను వచ్చి ముందుకు కూర్చోమని సైగ చేసేవారు.

ఒకరోజు హఠాత్తుగా నాకొక సంగతి స్ఫురణకు వచ్చింది. "నిరాకార పరబ్రహ్మ అంటే భగవానే కదా?" అని. అక్కడి నుంచి వారిని "భక్తులు భగవాన్ అని ఎందుకు సంబోధిస్తారో అర్థం కాసాగింది. హృదయం లోపల ఉన్న గురువును మేలుకోలపడమే బాహ్య గురువు చేసే పని" అన్న భగవాన్ ఉపదేశానికి అంతరార్థం ఏమిటో తెలియవచ్చింది. "నేనెవరిని?" అన్న నిరంతర విచారణ ద్వారా ఆ పరబ్రహ్మ చైతన్యానికి బాహ్య రూపమే భగవాన్ అన్న గ్రహింపు కలిగింది. భగవాన్ అంటే గురువు కాదు అనే మాట, వారి దివ్య తేజస్సులో ఆవిరైపోయింది. ఇంతకాలం వారి బోధలను గమనించిన మీదట ఒక విషయం స్పష్టమయింది. సాధన ఎలా చేయాలో బోధించడం లేదని చెప్పినా, వారి బోధల సారాంశం అదేనని తెలిసింది. భగవాన్ ఎప్పుడూ సిద్ధాంత చర్చల జోలికి పోకుండా ఆచరణలో సాధనకు సంబంధించిన విషయాల గురించి,

సాధన మార్గం గురించి మాట్లాడేవారు. నన్ను తప్పు త్రోవ పట్టించిన వారికి ఈ సంగతి వివరిస్తూ ఒక ఉత్తరం వ్రాసి భగవాన్‌కు చూపితే వారు నా అభిప్రాయం సరియైనదేనని అంగీకారం తెలిపారు.

రోజూ వారి ఎదుట కూర్చునేవాడిని. ప్రశ్నలు అడిగే పనిలేదు. ఎప్పుడో గాని వారితో మాట్లాడేవాడిని కాదు. అది కూడా, ఏదైనా వ్యక్తిగత విషయమే. కాని వారు మౌనంగా ఇచ్చే ఉపదేశమే ఎంతో గాఢంగా, సూక్ష్మంగా ఉండేది. మౌనంగా బోధించడం ఏమిటి? అని ఆధునికవాదులు ఆశ్చర్యపోవచ్చును గాని భగవాన్ అలాగే బోధించారు. అయితే, ఏమన్నా వివరణ కోరినా వారు సమాధానం ఇవ్వరని కాదు, నిజానికి ఏదన్నా నిజాయితీగా తెలుసుకోదలచి అడిగితే వారు సవివరంగా బదులిచ్చేవారు. అసలు ఉపదేశం వారి మౌనమే గాని ఈ వివరణ కాదని తెలిసేది.

వారి ఉపదేశాలకు అనుగుణంగా ఆత్మ విచారణ కొనసాగించాను. దానితో పాటే భగవాన్ వద్దకు రావడానికి ముందే మొదలుపెట్టిన ఇతర సాధనా పద్ధతులను కూడా కొనసాగిస్తూ వచ్చాను. వాటివల్ల పెద్దగా ఉపయోగం కనిపించకపోయినా అవి భారంగా మారినా నేను వదిలిపెట్టలేదు. చివరికి ఒకరోజు భగవాన్ తో నా గోడు వెళ్ళబోసుకొని ఈ సాధనలు విడిచిపెట్టవచ్చునా అని అడిగాను. అన్ని సాధనలూ ఆత్మ విచారణకే దారి తీస్తాయంటూ భగవాన్ అనుజ్ఞ ఇచ్చారు.

ఏ క్షణాన తిరువణ్ణామలై వచ్చానో, ఇక అక్కడి నుండి తిరిగి వెళ్ళడమనే ప్రశ్న ఉదయించలేదు. ఇక మన నివాసం ఇదే, ఇక్కడే.

భగవాన్‌ను అర్థించాలనే తెలివి తేటలు కూడా లేని నాబోటి వాడికి, భగవాన్ అయాచితంగా దీక్షను అనుగ్రహించారేమో....

ఇలా 1948 వరకు భగవాన్‌కు సన్నిహితంగా గడిపాను. మూడేళ్ళ పాటు ఆశ్రమంలో నివసించడానికి అవసరమైన ఆర్థిక వనరులు లేకపోయినా భగవాన్ కృప వల్ల అది సాధ్యమయింది. అక్కడ ఉండడానికే కాదు ఎటువంటి ఉద్యోగం లేకపోవడం, ఇతర సమస్యలు ఎదురైనా ఆందోళన చెందకుండా నిశ్శబ్దంగా ఎదుర్కొన గలిగాను. నా కష్టాల గురించి ఎన్నడూ ప్రస్తావించకపోయినా, నా హృదయాన్ని ప్రశాంతతతో నింపారు భగవాన్.

1948 ప్రారంభం నాటికి నాకు మద్రాస్‌లో ఉద్యోగం దొరికింది. నిరంతరం భగవాన్ సాన్నిధ్యంలో ఉండే అవసరం కూడా తగ్గింది. మద్రాస్ వెళ్తూ డాక్టర్ కృష్ణస్వామి కానుకగా ఇచ్చిన భగవాన్ నిలువెత్తు ఛాయా చిత్రాన్ని తీసుకువెళ్లాను. బయలుదేరేముందు దాన్ని భగవాన్‌కు చూపించాను. వారు దానిని చేతిలోకి తీసుకొని తిరిగి ఇచ్చేశారు. "స్వామిని తన వెంట తీసుకు వెళ్తున్నాడు" అని భగవాన్ చలోక్తిగా అన్నారు. దరిమిలా వారాంతాల్లో గాని సెలవు దినాల్లో గాని తిరువణ్ణామలై వెళ్తూ ఉండేవాడిని. వెళ్ళిన ప్రతిసారీ నూతనోత్తేజం లభించేది. ఒకసారి భగవాన్‌కు శస్త్ర చికిత్స జరిగినప్పుడు వచ్చాను. ఆపరేషన్ అయిన వెంటనే వారి దర్శనం లభించింది. అంతటి బాధలోనూ వారు ఎంత ప్రేమగా పలకరించారో, హృదయం ద్రవించింది. నా పట్ల ఇంత ప్రేమ చూపించడానికి నేనేం చేశానని? భగవాన్ దేహ త్యాగం చేసిన

రాత్రి అక్కడే ఉన్నాను. అంతటి దుఃఖం మాటున ఒక ప్రశాంతత ఆవరించింది. ఇంతటి దుఃఖాన్ని, బాధను తట్టుకోవడానికి అవసరమైన మనస్థైర్యాన్ని భక్తులకు ప్రసాదించారు భగవాన్ అని అబ్బురపడ్డాను. భగవాన్ చెప్పినట్లు వారు ఎక్కడికీ వెళ్ళలేదు, ఇక్కడే ఉన్నారన్న సత్యం క్రమేణా ఒకరొకరికీ అర్థం కాసాగింది.

ఆనాటి నుండి హృదయంలో భగవాన్ ఉనికే ప్రాణాధార మైంది. వారి కరుణామృత వర్షం నిరవధికమైంది. వారు అందించే చేయూత మరింత గట్టిపడింది. తరువాత చాలాసార్లు తిరువణ్ణామలై వచ్చాను. రమణులు శరీరంలో ఉన్నప్పుడు అందించిన అనుగ్రహమే ఇప్పుడు వారి సమాధి నుండి కూడా మనకు లభిస్తూ ఉన్నది.

“నేనెక్కడికీ వెళ్ళడం లేదు. ఇక్కడే ఉన్నాను. ఎక్కడికి వెళ్ళగలను.” అన్నారు కదా వారు....

ఒక రాత్రి స్వప్నంలో నన్ను దగ్గరికి పిలిచారు. వారి సోఫా ప్రక్కన మోకరిల్లాను. నా తలపై చేతులుంచి ఆశీర్వదించారు. ఇన్నాళ్ళూ భగవాన్ గురించి వ్రాయాలని ఆసక్తి కలుగని నాకు, ఈ స్వప్నం వచ్చాక వ్రాద్దామని అనిపించింది. ముఖ్యంగా, వారు బోధించిన ఆత్మ విచారణ మార్గం ఆచరణ సాధ్యమేనని చెప్పాలని అనిపించింది.

******

# భగవాన్ నా జీవితంలోకి ఎలా ప్రవేశించారు?

## టి.ఆర్.ఎ. నారాయణ

**శ్రీ రమణాశ్రమ ప్రచురణ Surpassing Love and Grace లోని వ్యాసానికి స్వేచ్ఛానువాదం**

**అనువాదకులు: రవికృష్ణ శర్మ**

అది 1948వ సంవత్సరం.

నేనప్పుడు నా ముప్పై తొమ్మిదవ ఏట ఉన్నాను. మద్రాసులో నా భార్యతో మరియు నలుగురు పిల్లలతో కలసి ఉన్నాను. ఒక పెద్ద బ్రిటీష్ సంస్థలో శాఖాధికారిగా పనిచేస్తూ, మంచి వాతావరణంలో సంతోషంగా జీవితాన్ని గడుపుతూ ఉండేవాడిని. అందువల్ల ఎటువంటి సాంప్రదాయక ఆచారముల లేదా ఆధ్యాత్మిక విచారణల అవసరము కనిపించలేదు. జీవితంలో జరిగే సంతోషకరమైన సంఘటనలతో తృప్తి పడేవాడిని.

నేను చిన్న చిన్న పట్టణాలను, నా క్రింద పనిచేసే శ్రీ పార్థసారథి, ఇన్స్పెక్టర్ తో కలసి పర్యటిస్తూ ఉన్నాను. మండిపోతున్న ఏప్రిల్ నెలలో ఒక రోజు, శ్రీ పార్థసారథి మరియు నేను, విల్లుపురం నుండి తిరువణ్ణామలైకు వెళ్ళే రైలును ఎక్కబోతున్నాము. నేనప్పుడు, ఒక పాతిక సంవత్సరాల యువకుడు, రెండవవైపు నుండి మొదటి తరగతి బోగీలోకి ఎక్కటానికి ప్రయత్నిస్తుండడం గమనించాం. అతడు ఎంత లావుగా ఉన్నాడంటే, ఆ భారీ శరీరాన్ని రైలులోనికి పట్టించటానికి అపసోపాలు పడుతున్నాడు. అతని సేవకుడు, అతనిని లోపలికి త్రోయడానికి బయటనుండి ప్రయత్నం

చేస్తున్నాడు. ఆ సంఘటనను ఫ్లాట్‌ఫారం మీద నుంచున్న వాళ్ళందరితో పాటు, నేను మరియు శ్రీ పార్థసారథి కూడా ఆసక్తితో చూస్తూ ఉంటే, అటువంటి సంకట స్థితికి అతను కూడా చాలా సిగ్గుపడుతున్నాడు. అతను ఎలాగోలా లోపలికి ప్రవేశించి, మా ప్రక్కన ఉన్న క్యూబికల్‌లో కూర్చున్నాడు.

రైలు కొంత దూరం ప్రయాణించిన తరువాత, కొంత సమయానికి, అతడు మా క్యాబిన్‌కు వచ్చి, తనను తాను రతీలాల్ ప్రేమ్ చంద్ షాగా పరిచయం చేసుకుని మాట్లాడడం మొదలుపెట్టాడు.

శ్రీ రతీలాల్ ఒక సౌరాష్ట్ర వైశ్యుడు. పుట్టి, పెరిగినది గోండల్‌లో. తన తండ్రికి అతనొక్కడే కొడుకు. తండ్రి ఆ ఊళ్ళో ధనవంతుడైన పెద్ద వ్యాపారస్థుడు. తనకు ఆరేళ్ళ క్రితం పెళ్లి అయినదని, పది సంవత్సరముల వయస్సు ఉన్నప్పటి నుండి ఈ శాపగ్రస్తమైన లావుపాటి శరీరంతో ఎలా బాధపడుతున్నాడో తెలియజేశాడు. ఆ లావు తనాన్ని ఎలాగైనా తగ్గించుకుని, అందరి వ్యక్తులలా తానూ ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పాడు.

మార్చ్ చివరి వారంలో, శ్రీ రతీలాల్‌కు ఒక స్వప్న దర్శనం జరిగింది. ఒక సాధువు నవ్వుతూ తనకు సంజ్ఞ చేస్తున్నట్లు అనిపించింది. అలా నవ్వడం మరియు సంజ్ఞ చేయడం అనేది చాలాసేపు జరిగింది. ఆ దృశ్యం తాను మేల్కొనే ముందు, రతీలాల్ మనోనేత్రంపై చాలా స్పష్టంగా కనిపించింది. తాను ఈ విషయం గురించి ఎవరితోనూ చర్చించలేదు. రెండు రోజుల తరువాత, తన

భార్య ఒక గుజరాతీ పత్రిక చదువుతున్నప్పుడు, ఆమె భుజాలపై నుండి ఆ పత్రికను గమనించినప్పుడు, అక్కడ కనిపించిన ఒక చిత్రపటం, తనకు స్వప్నంలో కనిపించిన సాధువుదే అని అతడు గుర్తించాడు. ఆ చిత్రపటం భగవాన్ రమణ మహర్షిది అని తనకు అప్పుడు తెలిసింది. దాంతో ఒక్కసారిగా తన తండ్రి వద్దకు వెళ్లి, తిరువణ్ణామలైకు ప్రయాణించడానికి నమ్మకమైన కుటుంబ సేవకుడిని నియోగించుకుని సన్నాహాలు పూర్తిచేసుకున్నాడు. భగవాన్ గురించి తనకు తెలిసినదంతా ఏమిటంటే, ఆ గుజరాతీ పత్రికలో ఏమి తెలియజేశారో అది మాత్రమే. కాని, తనకున్న నమ్మకం ఏమిటంటే, భగవాన్ వద్దకు వెళితే, తన బాధ అతి శీఘ్రంగా తీరుతుంది అని; భగవాన్ నవ్వు మరియు సంజ్ఞ, తనకు అటువంటి దృఢ నమ్మకాన్ని కలిగించింది.

శ్రీ పార్థసారథి, భగవాన్‌ను ఇంతకు మునుపు చాలాసార్లు దర్శించారు. అలానే భగవాన్ గురించిన సరైన అవగాహన ఉన్నవారు. అతను మరియు శ్రీ రతిలాల్, ప్రయాణం చేస్తున్న ఆ రెండు గంటలూ, శ్రీ భగవాన్ గురించే మాట్లాడుకున్నారు. నేను, ఆంగ్ల పత్రికను పేరుకు చదువుతున్నానే కాని, వారి మధ్య జరిగే చర్చను ఎంతో శ్రద్ధతో మరియు ఉత్సుకతతో విన్నాను.

తిరువణ్ణామలై స్టేషన్ వద్ద శ్రీ రతీలాల్ ను కలుసుకొని, తనతో పాటు తీసుకు వెళ్లి, తన ఇంట బసచేయించేందుకు, ఒక స్థానిక వ్యాపారస్తుని ఏర్పాటు చేశాడు శ్రీ రతీలాల్ తండ్రి. శ్రీ పార్థసారథి మరియు నేను ప్రయాణికులు ఉండే బంగాళాకు వెళ్ళాము.

వేమము స్నానం చేసి, అల్పాహారము ముగించేసరికి సాయంత్రం నాలుగయింది. నేను వ్యాపార దృక్కోణం కలిగిన వ్యక్తి నని మరియు ఒక్క క్షణం కూడా వృథా చేయనని శ్రీ పార్థసారథికి బాగా తెలుసు. మనం బజారుకు వెళ్లి వద్దాము అని అన్నాడు. కాని, నేనిచ్చిన సమాధానము విని శ్రీ పార్థసారథి ఆశ్చర్యపోయాడు - "లేదు పార్థసారథి, మొదట మహర్షి దర్శనం చేసుకుందాము. సమయం కుదిరితే, అరుణాచలేశ్వరుని ఆలయానికి వెళదాము. వ్యాపారం సంగతి అటు ఉంచు కాసేపు" అన్నాను.

ఐదు గంటల ప్రాంతంలో శ్రీ పార్థసారథి మరియు నేను ఆశ్రమంలోకి అడుగుపెట్టాము. మాతృ భూతేశ్వరాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి, దాని ప్రక్కనే ఉన్న వరండాలోకి వచ్చాము. ఒక 50 మంది వరకు అందులో కూర్చుని ఉన్నారు. అందులో శ్రీ రతీలాల్, అతనికి ఆశ్రయమిచ్చిన వ్యక్తి, శ్రీ రతీలాల్ సేవకుడు ఉన్నారు. ఎప్పటి వలెనే, ఆ సమయంలో భగవాన్ సోఫాలో కూర్చొని లేరు.

అక్కడ ఒక 10 నిమిషములు గడపిన తరువాత భగవాన్, వారు కూర్చొనటానికి ఇంకా రాలేదు కనుక, శ్రీ పార్థసారథి గోశాల మరియు ఇతర ఆశ్రమ ప్రాంతాలను దర్శించి వద్దామని సూచించాడు.

అలా అన్నిటినీ దర్శించి, ఇంకొక మార్గము ద్వారా వరండాకు వచ్చే సమయంలో, ఒక చిన్న పిల్లవాని వలే ఉన్న గొంతుక "ఏయ్, ఛీ" అని అనటం వినిపించింది. ఆ చుట్టుప్రక్కల మాకు ఏ చిన్న పిల్లలూ కనిపించలేదు. అందువల్ల, ఆ శబ్దం వచ్చిన వైపున వెతికే ప్రయత్నం చేశాము. అప్పుడు మేము, వరండాకు దగ్గరలోనే ఉన్న

కూరగాయలు పండించే తోట మధ్యలో, వంకాయలు, బెండకాయలు కాస్తున్న చెట్ల మధ్య ఆకుల కదలికను గమనించాము. కొంచెం ముందుకు వెళ్లి గమనిస్తే, అక్కడ ఒక చిన్న గొఱ్ఱెపిల్ల, ఒక చిన్న కోతి పిల్ల, ఒక ఉడత మరియు భగవాన్ కనిపించారు. భగవాన్ అప్పుడు దొంతుకు కూర్చుని ఉన్నారు. గొఱ్ఱెపిల్ల భగవాన్ తొడల మధ్య కూర్చున్నది. కుడి మోకాలు వద్ద కోతిపిల్ల తల ఆనించి కూర్చున్నది. ఎడమ మోకాలి మీద ఉడత కూర్చున్నది. భగవాన్ ఎడమ చేతిలో, ఒక పేపరు పొట్లంలో పల్లీ గింజలను ఉంచుకొని, కుడి చేతితో ఒక్కొక్క గింజ తీసి, గొఱ్ఱె పిల్లకు ఒకటి, కోతిపిల్లకు ఒకటి, ఉడతకు ఒకటి, తానొకటి, ఇలా వంతుల వారిగా తీసుకుంటూ ఉన్నారు. ఆ సమయంలో అన్న మాటలు కోతిపిల్లను ఉద్దేశించినవి. అది ఉడత నోటిలో పెట్టే గింజను గుంజుకునేందుకు ప్రయత్నించడంతో అన్న మాటలు అవి. ఆ నలుగురూ ఎంతో ఆనందంగా ఆరగించడం గమనించాము. వాళ్ళందరూ ఒకరినొకరు చూసుకునే విధానము మరియు ఎంతో ఆత్మీయంగా ఉన్న విధానము హృద్యముగా ఉన్నది. గొఱ్ఱెపిల్ల, కోతిపిల్ల, ఉడత మరియు భగవాన్ తమ తమ జాతి బేధాలను మరచిపోయినట్లున్నారు. అదే సమయంలో, రూపాలు వేరైనా, వాళ్ళు ఎంతో మంచి స్నేహితులుగా మెలగడాన్ని మేము గమనించాము. ఆ సన్నివేశాన్ని దర్శించినప్పుడు, నాలో కలిగిన భావాలను వర్ణించటానికి ఏ మాటలు సరిపోవు. పరమోత్కృష్టమైన సత్ చిత్ ఆనందస్థితిని ఒక మెరుపు కాలంలో

దర్శింపజేసి, ఆ స్థితి యొక్క సారాన్ని నేను గ్రహించేలా చేశారు భగవాన్.

ఆ పొట్లంలోని పల్లీ గింజలు అయిపోయిన తరువాత, చేతిలోని పేపరును విసిరివేస్తూ, ఒక తాత తన మనవళ్ళతో చెబుతున్నట్లు "పొంగొడ! (ఇక వెళ్ళండి)", అని అన్నారు. అప్పుడు, గొఱ్ఱెపిల్ల, కోతి పిల్ల మరియు ఉడత అక్కడినుండి వెళ్ళిపోయాయి. భగవాన్ అక్కడి నుండి లేవటానికి సిద్ధమయ్యారు. అప్పుడు, నేను మరియు శ్రీ పార్థసారథి చొరకూడని దివ్యమైన ప్రదేశంలోకి చొరబడి అపరాధం చేశామని భావించి, అక్కడనుండి వడివడిగా వెళ్ళిపోయాము.

నేను మరియు శ్రీ పార్థసారథి వరండాలోకి వెళ్లి కూర్చున్న తరువాత భగవాన్ వచ్చి సోఫాలో కూర్చున్నారు. భగవాన్ మమ్మల్ని చూశారని నేను చెప్పలేను. మేము కూర్చున్న వైపు ముఖాన్ని త్రిప్పి, దిగంతాలను దాటి, దేనినో చూస్తున్నట్లు తమ దృష్టిని కేంద్రీకరించారు. ఆ కళ్ళ వెనక ఉన్న దేదీప్యమానమైన జ్యోతుల వంటి వెలుగు, భౌతిక ప్రపంచాన్ని తెరమరుగు చేస్తున్నదా అన్నట్లు ఉన్నది. ఆ జ్యోతుల నుండి అప్పుడప్పుడు, కొన్ని జ్యోతి పుంజాలు, తెరలుగా ఉన్న కళ్ళ నుండి తళుక్కున బహిర్గతమవుతూ, ఎవరి మీద అవి పడతాయో, వారి మనో నేత్రాలు చల్లబరచబడి, అజ్ఞాన మనే ఆవరణలను చీల్చివేసి, అంతర్జ్యోతిని వెలిగిస్తున్నాయి.

భగవాన్ సోఫాలో దిండుపైన వ్రాలి, తమ ఎడమ చేతిని దవడకు ఊతగా చేసుకొని, జారగిల కూర్చున్నారు. వారి ముఖార

విందాన్ని దర్శించాలని మేము కూడా కూర్చున్నాము. అలా చాలాసేపు కూర్చుని భగవాన్ ముఖాన్ని దర్శిస్తూనే ఉన్నాము. ఆ సమయంలో ఎవ్వరూ మాట్లాడలేదు లేదా చిన్న శబ్దం కూడా చేయలేరు. కాని, అక్కడ రాజ్యమేలుతున్న నిశ్శబ్దమేమీ స్మశాన నిశ్శబ్దం కాదు. అది ఎంతో చైతన్యవంతమైన అనుభూతి. ఆ అనుభూతిలో, అక్కడున్న ప్రతివారి అంతరాత్మ భగవాన్ అనే పరమోత్కృష్టమైన చైతన్యంతో తాదాత్మ్యత చెంది ఉన్నది.

కొన్ని నిమిషముల క్రితం గొఱ్ఱెపిల్ల, కోతిపిల్ల మరియు ఉడతతో కలసి పల్లీలను తింటూ ఎంతో ఆత్మీయతతో సచ్చిదానందానుభూతిని అనుభవిస్తూ ఉన్న సన్నివేశాన్ని చూసి, అక్కడ ఏ అనుభూతిని నేను పొందానో, అటువంటి మహిమాన్విత మైన అనుభూతినే ఇప్పుడు, ఇక్కడ భగవాన్ సమక్షంలో అనుభూతి చెందుతూ స్తబ్ధుడనయ్యాను. భగవాన్ ప్రేమలో గొఱ్ఱెపిల్ల ఏ విధంగా సంపూర్ణమైన విశ్వాసంతో వారి గుండెల మీద సుఖంగా కౌగిలించు కొని పడుకున్నదో, ఏ విధంగా కోతిపిల్ల సంతోషంతో ఇకిలించిందో దానికి ప్రతిస్పందనగా భగవాన్ కూడా అంతే ఆనందంతో నవ్వుతూ వాటితో కూడి పల్లీలను ఆరగించారో, ఏ విధంగా ఉడత తన సూదంటు కళ్ళతో భగవాన్ స్వప్న సుందరమైన కళ్ళలోకి లోతుగా చూస్తూ తన చిట్టి కాళ్ళతో వారి ముక్కు మీద చాలా సున్నితంగా గీరిందో, ఆ సన్నివేశాన్నే నా మనస్సు పునః పునః గుర్తు తెచ్చుకుంటున్నది. అటువంటి పరమాత్మ దర్శనము ఇంద్రియాలకు అంతరంగికంగాను మరియు వాటికి బాహ్యంగా

కూడా ఉండి ప్రేమపూరితమైన మసాలాలతో నింపబడి వంటశాలకు ఆనుకొని ఉన్న తోటలో పల్లీల విందుగా కనువిందు చేసింది.

భగవాన్ సోఫాలోనుండి లేచారు. మేము కూడా వారితో పాటు లేచాము. ఆ మౌనములో ఇక మేము వెళ్ళవచ్చునని మాకు అర్థమైంది. దానితో మేము అక్కడినుండి వెళ్ళిపోయాము. అక్కడ కూర్చున్నంతసేపు నేనొక తెలియని ప్రశాంతతను మరియు ఆనందాన్ని నా అంతరంగంలో అనుభవించాను. ఇతరుల ముఖాలలో కూడా అది స్పష్టంగా కానవచ్చింది.

ఆశ్రమం గేటు వద్ద శ్రీ రతీలాల్, అతనికి ఆతిథ్యమిచ్చిన వ్యక్తి మరియు అతని సేవకుడు ఎడ్లబండిలోకి ఎక్కడం నేను చూశాను. శ్రీ రతీలాల్ కదలికలలో కొంగ్రొత్తదనం కనిపించింది. భగవాన్ వాగ్దానము ఆ యువకుడి విషయంలో పరిపూర్ణ మవుతున్నట్లు కనపడుతున్నది.

ఆ రోజు నుండి నా జీవితంలో ఎన్నో సంఘటనలు జరిగాయి. నా భౌతిక జీవితంలో పరిస్థితులు చాలా అధ్వాన్నంగా మారాయి కాని నా ఆంతరంగిక జీవితం ఎంతో ప్రశాంతంగా సాగింది. అప్పటినుండి తరచుగా నాకు భగవాన్ దర్శనమయ్యేది, మరీ ముఖ్యంగా కృంగిపోయి ఉన్న సమయాలలో.

1953లో నేను రాజ్ కోట్‌లో ఒక లాడ్జిలో ఒంటరిగా ఉన్నాను. ఒకరోజు నేను వంటశాలలో ఉన్నప్పుడు, 30 సంవత్సరముల ఒక యువకుడు నా దగ్గరకు వచ్చి “నన్ను గుర్తు పట్టలేదా సర్?” అని అడిగాడు. “లేదు, నన్ను క్షమించండి” అని నిజాయితీగా నేనన్నాను.

“నేను, గొండల్ కు సంబంధించిన రతీలాల్‌ను, సర్! మీకు గుర్తున్నదా, 5 సంవత్సరముల క్రితం భగవాన్ రమణ మహర్షిని దర్శనం చేసుకున్నది?” అని అనగానే నేను అతనిని మరల తేఱిపార చూశాను. అతను ఒక తీగలాగా సన్నగా ఉన్నాడు. ముఖమెంతో ఆరోగ్యముతో మరియు సంతోషముతో ఒక వెలుగు వెలుగు తున్నది. నేనతని చేతులను హృదయపూర్వకంగా పట్టుకొని ఊపాను. అతనిలా అన్నాడు; భగవాన్ తమ వాగ్దానాన్ని ఎంతో అద్భుతంగా పరిపూర్ణం చేశారు. నన్ను చూడండి. నేనిప్పుడు మా కుటుంబ వ్యాపారాలను చూసుకుంటున్నాను. నా తండ్రి ఇప్పుడు పూర్తిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. నాకిప్పుడు రెండేళ్ళ కొడుకు ఉన్నాడు. ఇంకొక నెలలో లేదా రెండు నెలలలో నా భార్య నాకు రెండవ బిడ్డను ఇవ్వబోతున్నది.

అప్పుడు నా మనస్సు ఉన్నఫళంగా గొఱ్ఱెపిల్ల, కోతిపిల్ల, ఉడత మరియు భగవాన్ రమణ మహర్షి కలిసి ఉన్న సన్నివేశంలోకి వెళ్ళింది. భగవాన్ ఒంటరిగా ఉండటం నేను ఊహించలేను.

ఇన్ని సంవత్సరాలు ఇలానే జరుగుతున్నది. వంటశాలను ఆనుకొని ఉన్న తోట, ఆ నలుగురు స్నేహితులు కలసి పల్లీ గింజల విందును చేసుకోవడం - ఆ సన్నివేశం నా మనోనేత్రములో తరచుగా కదలాడుతూ ఉంటుంది.

ఇంత అందమైన దర్శనానికి మార్గదర్శనం చేసిన శ్రీ రతీలాల్‌కు మరియు శ్రీ పార్థసారథికి నేనెంతో కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను.

******

### అధ్యాయము - 4

# భగవాన్ భక్తులు - గోవులు

**శ్రీ రమణాశ్రమ ప్రచురణ** Bhagavan Ramana The Friend of all **లోని 4వ అధ్యాయానికి స్వేచ్ఛానువాదం**

(గత సంచిక తరువాయి) రమేష్ బాబు

సూరినాగమ్మ చెప్పిన గోలక్ష్మి సమాధి వివరాలు.

ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి గుమిగూడారు. సాయంత్రం 6 గంటలకు అంతా సిద్ధం చేశారు. ఆశ్రమం వెనుక గోడవద్ద వల్లి అనే జింకకు, జాకీ అనే కుక్కకు, కాకికి సమాధులు నిర్మించిన సమీప స్థలంలో గోలక్ష్మి సమాధి నిర్మించాలని ఆశ్రమ అధికారులు నిర్ణయించారు.

రెండు రోజుల ముందు సమాధులు ఎలా నిర్మించాలో తెలిసిన సదాశివ అయ్యర్ ఆశ్రమానికి వచ్చియున్నారు. అన్ని విధాలుగా సూచనలు చేస్తూ సమాధి నిర్మాణము మొత్తము ఆయన పర్యవేక్షించారు.

మహాత్ములకు జరిగినట్లుగా లక్ష్మి సమాధి నిర్మాణం జరిగింది. అది గోలక్ష్మి వ్యక్తిగత అదృష్టం.

ఒక చెక్క బండిలో సర్వాధికారి గోలక్ష్మి శరీరాన్ని తీసుకు వచ్చారు. భగవాన్ వచ్చి కుర్చీలో కూర్చున్నారు.

గోలక్ష్మి శరీరం వారికి ఎదురుగా ఉంచబడింది. భక్తులు కుండలతో తెచ్చి నీళ్ళు పోశారు. ఆ తరువాత పాలు, పెరుగు, నెయ్యి, పంచదార, రోజ్‌వాటర్‌లతో గోలక్ష్మి శరీరానికి అభిషేకం జరిగింది.

సాంబ్రాణి కడ్డీలు వెలిగించారు. లక్ష్మి శరీరాన్ని పట్టుబట్టతో కప్పారు. పసుపు కుంకుమలు పూసి పూలదండలు శరీరమంతా వేశారు. స్వీట్లు పెట్టి హారతి ఇచ్చారు. అలంకరించిన తరువాత లక్ష్మి ముఖం అందంగా ఆకర్షణీయంగా వెలుగులు విరజిమ్ముతూ ఉన్నది.

రాత్రి ఏడు గంటల సమయంలో భక్తులు హరహర మహదేవ! అంటూ అరుస్తూ గోలక్ష్మి దేహాన్ని సమాధిలోపలికి దించారు. భగవాన్ చూస్తూ ఎంతో ప్రభావితులైనట్లు కనిపించారు. భగవాన్ పవిత్ర పత్రాలను చేతితో తాకిన తరువాత సర్వాధికారి వాటిని సమాధి లోపల వేశారు. భక్తులు వరుసగా కుంకుమ, పసుపు, కర్పూరము, విభూతి, గంధము, పూలు, ఉప్పు అన్నీ చల్లారు. చివరకు మట్టిని తోసి సమాధిని నింపారు. సమాధి కార్యక్రమము పూర్తయిన తరువాత భగవాన్ హాలులోకి వచ్చారు. అందరికీ ప్రసాదం పంచబడింది. ఒక పెళ్ళి వేడుక జరిగినట్లుగా సమాధి కార్యక్రమం జరిగింది.

లక్ష్మి గోశాలలో లేదు. ఆమె శరీర బంధనాలన్నీ తెంచుకుని, భగవాన్ శ్రీరమణుల ప్రకాశవంతమైన ఆత్మలో లీనమయింది.

వేకువ వేళ భగవాన్ లక్ష్మి సమాధి మీద ఉంచడానికి ఏర్పాటు చేసిన శిలాఫలకం మీద తమిళంలో ఇలా వ్రాశారు. భక్తుల కోరిక మీద స్వయంగా వారే తెలుగు, మళయాళ భాషల్లో కూడా వ్రాశారు.

**శ్రీ సర్వధారీ సంవత్సర జ్యేష్ఠాఖ్య - మాససిత ద్వాదశిం భార్గవ వాసరము**

**తారక విశాఖ సహితమ్మావు - లక్ష్మి గతి చేరు దినమని చెప్పు.**

******

# అనుస్మరణీయులు
# శ్రీ పిమ్మరాజు రామ సుబ్బారావు

(గత సంచిక తరువాయి)

ఆ సమయంలో శ్రీ సత్యసాయిబాబా గారు వీరున్న ఇంటికి కారును పంపిస్తే వీరు బాబాగారిని దర్శించటానికి నిరాకరించారట. బాబాగారు రెండవసారి కారును పంపినప్పుడు కూడా మరల క్రితంసారి లాగానే నిరాకరించారట. అప్పుడు వారి శ్రీమతి రాధమ్మ గారు ఇలా అన్నారట - 'బాబాగారు ఎందుకు మిమ్మల్ని రమ్మనమని పిలుస్తున్నారో మనకు తెలియదు, ఒక్కసారి వెళ్లి వస్తే మంచిది కదా' - అని అనటంతో మూడవసారి బాబాగారు మరల కారు పంపినప్పుడు వారి శ్రీమతితో కలసి బాబా గారి దర్శనానికి వెళ్లారు. బాబా గారిని దర్శించుకోవటానికి ఎంతోమంది వేచి ఉన్నా, బాబాగారు వీరిని మాత్రమే పేరుపెట్టి పిలిచి లోనికి రమ్మనమని అన్నారట. సాధారణంగా బాబాగారిని దర్శించుకోవటానికి ఎవరు వచ్చినా స్త్రీలను ఒకవైపు, పురుషులను ఒకవైపు ఉంచి దర్శనం చేయించేవారు అక్కడి సేవాదళ్ కార్యకర్తలు. వీరినెప్పుడైతే బాబాగారు లోపలి రమ్మనమని పిలిచారో, అప్పుడు వారికి వారి శ్రీమతి గుర్తుకు రావటంతో తను ఎక్కడ ఉన్నదా అని చూస్తూ ఉంటే బాబాగారు "అమ్మాయి వస్తుందిలే, మీరు రండి" అని చెప్పారట. అలా లోపలకు వెళ్ళగానే బాబాగారు వారి మీద దివ్య ప్రేమను కురిపించటంతో బాబాను చూస్తున్న సుబ్బారావు గారి కళ్ళ వెంట కన్నీరు బొట బొటా రాలి, వారు ధరించిన షర్టు మొత్తం

తడసిపోయి, శరీరమంతా చలివేయటం మొదలైయిందట. దాంతో బాబాగారు చలి వేస్తోందా బంగారు? అని అడిగి ఎదురుగా తిరుగుతున్న టేబులు ఫోనువైపుకు చేతిని చూపగానే అది తిరగటం ఆగిపోయిందట.

ఆ తరువాత రాధమ్మ గారిని అనుమతించటంతో ఆమె బాబా గారిని దర్శించుకోవటానికి వచ్చి ఇలా అన్నారట - 'స్వామీ మీ దగ్గరకు ఎప్పటినుండో రావాలని అనుకుంటున్నా'మని అనగానే, బాబాగారు "అవును కదా! భగవంతుడుంటే తానే నా వద్దకు రావాలి అని అన్నాడు కదా. అందుకే మూడు సార్లు మీ ఇంటికి కారును పంపించాను" అని అన్నారట. దానితో సుబ్బారావు గారు, 'స్వామి నా మనస్సులో ఉన్నవన్నీ చెపుతున్నారు' అని అనుకొని, 'స్వామీ మీరు మాట్లాడిన ప్రసంగాలను తర్జుమా చేశాను. కాని నాకు పెద్దగా ఆంగ్లము రాదు స్వామి' అని అన్నప్పుడు స్వామి వారు - "ఎందుకు? నీవు ప్రతిరోజు నీ ఆఫీసులో ఉన్న నా ఫోటోకి దణ్ణం పెట్టుకొనే కదా తర్జుమా చేసినది?" అని అన్నారట. అలా అని చివరికి "ఈ రోజు అమావాస్య, ఇక నుండి మీ జీవితంలో అమావాస్య ఉండదు" అని చెప్పి చేతిని గుండ్రంగా త్రిప్పారట. అప్పుడు ఒక బంగారు ఉంగరం వచ్చినదట. దానిని వ్రేలుకు పెట్టుకోమని సుబ్బారావు గారి చేతికిచ్చారట. కానీ ఆ ఉంగరం వదులవటంతో స్వామివారు ఆ ఉంగరాన్ని తీసుకొని ఉఫ్ అని ఊది తిరిగి ఇచ్చారట. అప్పుడు అది ఆ వ్రేలుకు సరిగ్గా సరిపోయిందట. అటు తరువాత రాధమ్మ గారికి శిరిడి బాబా గారి బొమ్మ ఉన్న ఉంగరాన్ని ఇచ్చి బాబాగారు ఇలా అన్నారట. (సశేషం)

## Kavyakantha and Bhagavan

Dr K Subrahmanian

Kavyakantha Ganapathy was one of the greatest men that this country has ever produced, and it is a great misfortune that not many people know much about him. He was extraordinary; a genius, and perhaps the last great Sanskrit poet our country has produced. *Nayana*, as Kavyakantha was fondly called, had mastered the *Vedas*, the *Itihasas*, the *Upanishads* and the *Puranas*; and his entire life was spent in *mantra japa*, so that the country could attain freedom from the British. Even though he had come under the influence of Bhagavan, he used to tell people that he was not interested in personal salvation – *desa kushalaya prartha yati shaktim*. He would tell his disciples that Bharata *desa*, unlike many other countries, was a truly extraordinary country. It was he who gave Bhagavan the title of *Brahmana Swamy*, and later on, he told everyone to address Bhagavan as *Ramana Maharshi*. This great poet had a number of devotees who would prostrate before him whenever and wherever they saw him. However, when people prostrated before him in Ramanasramam, he would tell them that the only person who deserved a *namaskaram* at the *ashram* was Bhagavan. He never tired of telling people about the uniqueness of Bhagavan; that there had been no person like Bhagavan in the recent past, and it was our good fortune to have him in our midst. When he found anyone meditating before Bhagavan with their eyes closed, he would remark, "Why are your eyes closed? Here is the sun shining before you

in all its glory! Open your eyes and look at him every second and every minute of your life.” That was his devotion to Bhagavan.

Bhagavan affectionately dubbed Kavyakantha, *Nayana*. There is a story behind the name. Kavyakantha was older than Bhagavan, but the poet insisted that Bhagavan should not to use the honorific form (*meeru)* of ‘you’ when addressing him. Bhagavan then did what only Bhagavan could do, and told him that he would call him *Nayana*. Kavyakantha was delighted! The word is normally used to address people older than oneself or one’s father. That is why many people, including the poet’s disciples, refer to him as *Nayana*. He was so well-known and so accomplished that several kings wanted Kavyakantha in their court; he could have lived a life of luxury, but he chose to lead the life of a poor man as his mission in life was very different. Thanks to people like S. Doraiswamy Iyer, a lawyer, who used to send him money every month, it became possible for Nayana to go from one place to another talking about the greatness of Bhagavan and our country.

When Kavyakantha passed away in 1938, my uncle asked Bhagavan, “Nayana spent his whole life doing *mantra japa* so that this country could get freedom. Have all his efforts gone in vain?” Bhagavan assured my uncle that the efforts would not go in vain; nine years later, we got our freedom. There were so many people in our country who thirsted for freedom; many did *mantra japa* for the freedom of the country. One of the many was

Nayana. Sri Aurobindo too fought for the freedom of this country; later, he switched to non-violent means to achieve this. He started doing his *tapasya* silently. There were a number of people like him who prayed silently and effectively for the freedom of the country. We are not minimizing the efforts of those who actually took to the streets and fought, but we should not forget those who worked quietly for our country's freedom.

About Bhagavan, Kavyakantha wrote,

*shaktmantamapi shanti samyutam bhaktimantamapi bheda varjitam*

*veetaragamapi loka vatsalam devataamshamapi namra cheshtitam*

(*Ramana Gita* Ch 18-23)

